# అనుబంధము -ఎ

# శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయము

పరిపాలన కార్యాలయము, డా॥ వై.యస్.ఆర్. భవనము, తిరుపతి - 517 502.
ఆంధ్రప్రదేశ్

## మార్గదర్శక సూత్రాలు

**2019 - 2020**

## పశుసంవర్ధక / మత్స్యశాస్త్ర పరిజ్ఞాన /డైరీ ప్రాసెసింగ్ పాలిటెక్నిక్‌లలో రెండు సంవత్సరాల డిప్లొమాకోర్స్‌ల కొరకు ప్రవేశము

# ఉపోద్ఘాతం

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పశువైద్య, డైరీ టెక్నాలజీ మరియు మత్స్య కళాశాలలు శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయానికి అనుబంధమై పశుపోషణ తదనుబంధ విషయాలలో డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ, డాక్టరేట్ డిగ్రీలు ఇచ్చుచున్నవి. గ్రామ సీమలలో నివసించే యువతీ, యువకులు వారు స్వయం ఉపాధి కల్పించుకోవాలనే ఉద్దేశ్యంతోను, మరియు కాలేజీ చదువులు చదవలేని వారి కొరకు, పశుపోషణ, మత్స్యశాస్త్ర పరిజ్ఞానము మరియు డైరీ ప్రాసెసింగ్ లలో శిక్షణ ఇవ్వడానికి గాను ఈ విశ్వవిద్యాలయము పాలిటెక్నిక్‌లను ఏర్పాటు చేయడమైనది. అదీకాక ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలలో పశుపోషణ, మత్స్యశాస్త్ర మరియు డైరీ ప్రాసెసింగ్ మరియు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో పనిచేయడానికి ప్రథమ శ్రేణి ఉద్యోగస్తుల అవసరం ఎంతైనా వున్నది. ఈ అవసరాలన్నింటిని దృష్టిలో వుంచుకొని 1999-2000 విద్యా సంవత్సరములో చిత్తూరు జిల్లా పలమనేరులో 2003-2004 విద్యా సంవత్సరములో రామచంద్రాపురంలో 2005-2006 విద్యాసంవత్సరంలో అనంతపురం జిల్లా మడకశిరయందు, విజయనగరం జిల్లా గరివిడిలోను, పశ్చిమగోదావరి జిల్లా వెంకటరామన్నగూడెంలో పశుపోషణ పాలిటెక్నిక్, 2007-2008 విద్యా సంవత్సరంలో నెల్లూరు జిల్లాలోని రాపూరు నందు పశుసంవర్ధక పాలిటెక్నిక్, కృష్ణాజిల్లాలోని భావదేవరపల్లి నందు మత్స్యశాస్త్ర పాలిటెక్నిక్ 2016-17 విద్యా సంవత్సరం నుండి కర్నూలు జిల్లాలోని బనవాసి నందు పశుసంవర్థక పాలిటెక్నిక్‌లు ప్రారంభించబడినవి. ఈ పశువైద్య విశ్వవిద్యాలయ పరిధిలో 07 పశుపోషణ పాలిటెక్నిక్‌లు మరియు 01 మత్స్యశాస్త్ర పాలిటెక్నిక్‌లు వున్నాయి.

**విశ్వవిద్యాలయ అనుబంధ పాలిటెక్నిక్‌లు:**

2017-18 విద్యా సంవత్సరం నుండి విశ్వవిద్యాలయమునకు అనుబంధముగా వున్న పశుపోషణ పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులు (ప్రైవేటు) నాగాయలంక (కృష్ణాజిల్లా), నరసరావుపేట (గుంటూరుజిల్లా), సింగరాయకొండ (ప్రకాశం జిల్లా), మత్స్యశాస్త్ర పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సు, పాటవాల, కాకినాడ (తూర్పుగోదావరి జిల్లా) మరియు డైరీ ప్రాసెసింగ్ డిప్లొమా కోర్సు సంగం జాగర్లమూడి, గుంటూరు జిల్లాలలో ప్రారంభించబడినవి.

2019-20 విద్యాసంవత్సరమునుండి విశ్వవిద్యాలయమునకు అనుబంధముగా క్రొత్తగా తొమ్మిది(9) పశుపోషణ మరియు తొమ్మిది (9) మత్స్యశాస్త్ర ప్రైవేట్ పాలిటెక్నిక్‌లకి అనుమతి సూత్రప్రాయముగా అంగీకరించబడినది.

1. మెత్తం సీట్లు :

| కోర్సు | | ప్రభుత్వ సీట్లు | అనుబంధ (ప్రైవేట్) పాలిటెక్నిక్ సీట్లు |
|---|---|---|---|
| పశుసంవర్థక పాలిటెక్నిక్ | : | 210 | (150+ *450) |
| మత్స్యశాస్త్ర పాలిటెక్నిక్ | : | 29 | (50+*450) |
| డైయిరీ ప్రాసెసింగ్ | : | - | 50 |

* క్రొత్తగా మంజూరయిన సీట్లు

2. అర్హత :

(ఏ) ఆంధ్రప్రదేశ్‌కి చెందిన అభ్యర్థుల వారి పది సంవత్సరముల (1వ తరగతి నుండి 10వ తరగతి వరకు) చదివిన కాలంలో కనీసం నాలుగు సంవత్సరములు గ్రామీణ ప్రాంతాలలోని (నాన్ మునిసిపల్ పరిధి) పాఠశాలలో చదివిన వారు మాత్రమే దరఖాస్తుచేయుటకు అర్హులు. దీనికి గాను ధరఖాస్తు ఫారానికి జతపరచబడిన ఫారం -3 ప్రకారం వారు చదివిన పాఠశాల ప్రధానోపాధ్యాయుల వారితో పూరించి ధృవపరచి మరియు మండల రెవెన్యూ అధికారిచే మాత్రము ఆ పాఠశాల గ్రామీణ ప్రాంతానికి (నాన్ మునిసిపల్ ప్రాంతము) చెందినదని ధృవీకరించాలి. ధరఖాస్తుదారుడు రెండు లేదా ఎక్కువ పాఠశాలలలో చదివిన ఎడల ప్రతి పాఠశాలకు సంబంధించి ఫారం-3 విడిగా జతపరచవలెను. ఫారం-3 పూర్తి చేయుని ధరఖాస్తులను మరియు మండల రెవిన్యూ అధికారిచే కాకుండా వేరే అధికారిచే ధృవీకరించబడినచో ఆ ధరఖాస్తులను తిరస్కరించబడును.

(బి) పదవతరగతి, దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు మాత్రమే అర్హులు. పదవతరగతి కంపార్టుమెంట్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు కూడా ఈ కోర్సుకు ధరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. **ఇంటర్మీడియట్, దానికంటే పై చదువులు చదివిన వారు ఈ కోర్సుకు అర్హులు కారు.**

(సి) అభ్యర్థులు పదవతరగతి లేదా తత్సమాన పరీక్ష యందు కనీసం 6.0 గ్రేడుపాయింట్ ఏవరేజ్‌తో (హిందీతో కలిపి), షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు మరియు వికలాంగ అభ్యర్థులకు 5.0 గ్రేడుపాయింట్ ఏవరేజ్‌తో (హిందీతో కలిపి) ఉత్తీర్ణత పొంది ఉండవలయును.

(డి) 2011 సంవత్సరము అంతకంటే ముందు ఉత్తీర్ణులైన అభ్యర్థులు 58% మార్కులు మరియు షెడ్యూలు కులాలు/ షెడ్యూలు తెగలు మరియు వికలాంగ అభ్యర్థులు 49% మార్కులతో ఉత్తీర్ణత పొంది వుండవలెను.

(ఇ) మొదటి లేదా రెండవ సంవత్సరము ఇంటర్‌మీడియట్ చదువుచున్న విద్యార్థులు కౌన్సిలింగ్‌కు వచ్చినపుడు ఒరిజినల్ సర్టిఫికెట్‌లు వారు చదువుచున్న కళాశాలలో వున్నట్లు ఆ కళాశాల యాజమాన్యం దగ్గర ధృవీకరణ పత్రము తేవలెను.

3. ఎంపిక విధానము:

i) (ఎ) అభ్యర్థుల ఎంపిక వారికి పదవతరగతి పరీక్షలోగాని, దానికి సమానమైన పరీక్షలోగాని వచ్చిన ఓవరాల్ గ్రేడునుబట్టి చేయబడును. 2013 సంవత్సరము అంతకు ముందు ఉత్తీర్ణులైన అభ్యర్థులకు వచ్చిన మార్కులను బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ గ్రేడ్ల ప్రకారము గ్రేడులుగా మార్పుచేసి పరిశీలించ బడును.

(బి) ఇద్దరు లేక అంతకంటే ఎక్కువమంది అభ్యర్థులకు సమానమైన ఓవరాల్ గ్రేడు కనుక వస్తే విజ్ఞాన శాస్త్రము (సైన్స్)లో ఎక్కువ గ్రేడు పాయింట్స్ వచ్చిన వారిని ఎంపిక చేయబడును.

(సి) ఇద్దరు లేక అంతకంటే ఎక్కువమంది అభ్యర్థులకు ఓవరాల్ గ్రేడ్ మరియు సైన్స్‌లో సమానమైన గ్రేడ్ పాయింట్స్ కనుక వస్తే, గణితంలో ఎక్కువ గ్రేడ్ పాయింట్స్ వచ్చినవారిని ఎంపిక చేయబడును.

(డి) ఇద్దరు లేక అంతకంటే ఎక్కువమంది అభ్యర్థులకు ఓవరాల్ గ్రేడ్, విజ్ఞాన శాస్త్రము మరియు గణితంలో సమానమైన గ్రేడ్ పాయింట్స్ కనుక వస్తే సాంఘికశాస్త్రములో ఎక్కువ గ్రేడ్ పాయింట్స్ వచ్చిన వారిని ఎంపిక చేయబడును.

(ఇ) ఇద్దరు లేక అంతకంటే ఎక్కువమంది అభ్యర్థులకు ఓవరాల్ గ్రేడ్, విజ్ఞాన శాస్త్రము, గణితం, సాంఘికశాస్త్రము, సమానమైన గ్రేడ్ పాయింట్స్ కనుక వస్తే తెలుగులో ఎక్కువ గ్రేడ్ పాయింట్స్ వచ్చిన వారిని ఎంపిక చేయబడును.

(ఎఫ్) ఇద్దరు లేక అంతకంటే ఎక్కువమంది అభ్యర్థులకు ఓవరాల్ గ్రేడ్, విజ్ఞాన శాస్త్రము, గణితం, సాంఘికశాస్త్రము మరియు తెలుగులో సమానమైన గ్రేడ్ పాయింట్స్ కనుక వస్తే ఆంగ్లంలో ఎక్కువ గ్రేడ్ పాయింట్స్ వచ్చిన వారిని ఎంపిక చేయబడును.

(జి) ఇద్దరు లేక అంతకంటే ఎక్కువమంది అభ్యర్థులకు ఓవరాల్ గ్రేడ్, విజ్ఞాన శాస్త్రము, గణితం, సాంఘికశాస్త్రము, తెలుగు మరియు ఆంగ్లంలో సమానమైన గ్రేడ్ పాయింట్స్ కనుక వస్తే హిందీలో ఎక్కువ గ్రేడ్ పాయింట్స్ వచ్చిన వారిని ఎంపిక చేయబడును.

ii) ఇద్దరు లేక అంతకంటే ఎక్కువమంది అభ్యర్థులకు ఓవరాల్ గ్రేడ్, విజ్ఞాన శాస్త్రము, గణితం, సాంఘికశాస్త్రము, తెలుగు, ఆంగ్లంలో మరియు హిందీలలో సమానమైన గ్రేడ్ పాయింట్స్ కనుక వస్తే వారి వయస్సును (పుట్టిన తేది) బట్టి పెద్దవారిని ఎంపిక చేయబడును.

4. వయస్సు:

డిప్లొమా కోర్సుకు దరఖాస్తు చేయు అభ్యర్థులు 31-08-2019 నాటికి 15-22 సంవత్సరముల మధ్య వయస్కులై ఉండాలి. (31-08-1997 తరువాత మరియు 31-08-2004 లోపు జన్మించినవారై యుండాలి).

5. రిజర్వేషన్ పద్ధతి:

i ) ఎ) వెనుకబడిన తరగతుల వారకి 29 శాతం సీట్లను ఈ క్రింది విధంగా కేటాయించడమైనది.

| | | |
|---|---|---|
| బి.సి వర్గము - ఎ | - | 7 శాతము |
| బి.సి వర్గము - బి | - | 10 శాతము |
| బి.సి వర్గము - సి | - | 1 శాతము |
| బి.సి వర్గము - డి | - | 7 శాతము |
| బి.సి వర్గము - ఇ | - | 4 శాతము |

బి) షెడ్యూలు కులముల అభ్యర్థులకు 15 శాతం సీట్లు కేటాయించబడినవి.

సి) షెడ్యూలు తెగల అభ్యర్థులకు 6 శాతం సీట్లు కేటాయించడమైనది.

ii) స్త్రీలకు 33 1/3 శాతం సీట్లు కేటాయించడమైనది.

iii) స్వాభావికమైన అంగవైకల్యము (Physically challenged/ Differently abled) కలవారికి 3% సీట్లు కేటాయించబడినవి.

iv) ఎక్స్ సర్వీస్‌మెన్, డిఫెన్స్ వ్యక్తులతో పాటు సరిహద్దు సెక్యూరిటీ ఫోర్సు, కేంద్ర రిజర్వు పోలీస్ దళం మొదలగు వర్గాలకు చెందిన వ్యక్తులు ఆంధ్రప్రదేశ్‌లో 5 సంవత్సరములు నివాసమున్న వారి పిల్లలకు కేటాయించబడిన సీట్లు 2 శాతము.

v) నేషనల్ కెడెట్ కార్ప్సు (ఎన్.సి.సి) అభ్యర్థులకు 1 శాతము.

vi) ప్రతిభావంతులైన క్రీడాకారులకు 1/2 శాతము.

vii) ఆర్థికముగా వెనుకబడిన తరగతులు మరియు ఆర్థికంగా వెనుకబడిన కాపులకు ప్రభుత్వ ఉత్తర్వుల ఆధారముగా రిజర్వేషన్ ఉంటుంది.

6. ప్రాంతీయ ప్రాతిపదికన ప్రాంతాల వారీగా రిజర్వు చేయబడిన సీట్లు:

ప్రాంతీయ ప్రాతిపదికన 85% సీట్లు ఆ ప్రాంతం వారికి కేటాయించబడును. మొత్తం సీట్లను ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాల ప్రాంతముల మధ్య 42:22 నిష్పత్తుల ప్రకారం కేటాయించబడును. మిగతా 15% సీట్లు ప్రాంతముతో సంబంధము లేకుండా కేవలం మెరిట్ ప్రాతిపదికన కేటాయించబడును.

7. **రుసుములు:**

పాలిటెక్నిక్‌లలో ప్రవేశార్హత పొందినవారు చెల్లించవలసిన రుసుముల వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ నందు (**www.svvu.edu.in**) పొందుపరచబడినవి.

8. **కోర్సు కాలపరిమితి:**

పశుసంవర్థక, మత్స్యశాస్త్ర పరిజ్ఞాన మరియు డైయిరీ ప్రాసెసింగ్ కోర్సుల కాల వ్యవధి 2 సంవత్సరములు. ప్రతి సంవత్సరములో రెండు సెమిస్టర్లు ఉండును. అనగా మొత్తం 4 సెమిస్టర్లు ఉంటాయి.

9. **పాఠ్యాంశములు మరియు బోధనభాష:**

i) చదవవలసిన కోర్సులు, సిలబసు మరియు నిబంధనలు ఎప్పటికప్పుడు విశ్వవిద్యాలయ అకడమిక్ కౌన్సిలు నిర్ణయించిన విధముగా వుండును.

ii) పశుసంవర్థక, మత్స్యశాస్త్ర పరిజ్ఞాన, మరియు డైయిరీ ప్రాసెసింగ్ డిప్లొమా కోర్సులు తెలుగుమీడియంలో బోధించబడును.

10. **హాస్టలు వసతి:**

ఈ కోర్సులో ప్రవేశము పొందిన వారు ఎక్కడైతే హాస్టల్ వసతి కలదో అక్కడ తప్పనిసరిగా హాస్టలులో వుండవలెను. బయట వుండదలచినట్లయితే ప్రిన్సిపాల్ గారి వద్ద ముందుగా అనుమతి పొందాలి.

11. **జతపరచవలసిన ధృవపత్రములు:**

ప్రవేశం కొరకు ధరఖాస్తు చేయువారు తమ ధరఖాస్తుకు ఈ దిగువ తెలుపబడిన ధృవపత్రముల నకలు ప్రతులను జతపర్చాలి.

i) 2019 మే/జూన్ నెలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ హాల్‌టికెట్ నకలు కాపీని జతపరచవలెను.

ii) ధృవీకరించబడిన పదవతరగతి పాస్ సర్టిఫికెట్ ( గ్రేడ్ /మార్కుల ధృవీకరణ పత్రం) కాని లేక దానితో సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత ధృవపత్రముల ప్రతులను జతపర్చాలి.

iii) వెనుకబడిన తరగతులు, ఎస్.సి/ ఎస్.టి లకు చెందినవారైతే, అందుకు సంబంధించిన సామాజిక స్థాయి ధృవీకరణ పత్రం (నిర్ణీత ఫారం-1) ప్రకారం అవసరమైన సమాచారముతో దాఖలు చేయాలి. ఈ క్రమం క్రింద ప్రవేశం పొందినవారిని, తత్సంబంధిత ప్రభుత్వ డైరెక్టరేట్‌వారు ధృవీకరించేవరకు ఆయా అభ్యర్థుల సామాజిక స్థాయిని తాత్కాలికస్థాయిగా పరిగణిస్తారు.

iv) బోనోఫైడ్ స్టడీ సర్టిఫికెట్

గమనిక: గుర్తింపు పొందిన విద్యాసంస్థలో నిరవధికంగా అధ్యయనం చేసిన విద్యార్థులు ఆయా సంబంధిత విద్యాసంస్థల అధిపతుల నుండి జారీచేయబడిన ధృవీకరణ పత్రాన్నే జతపర్చాలి.

vi) చదివిన పాఠశాల నుండి ధృవీకరించబడిన బదిలీ పత్రం (Transfer Certificate)

vii) స్థానిక ధృవీకరణ పత్రం (ఫారం-2)

viii) గ్రామీణ ప్రాంతం నుండి వచ్చినవారి ధృవపత్రములు ( ఫారం-3)

ix) ధరఖాస్తుఫారంలో కేటాయించిన ఖాళీస్థలంలో ఒక పాస్‌పోర్ట్‌సైజు ఫొటోను అతికించాలి.

x) స్వాభావికమైన ప్రతిబంధకము కలవారైతే (P.H) " సదరం " ద్వారా పొందిన అంగవైకల్య ధృవీకరణ పత్రం.

xi) ఎక్స్‌సర్వీస్‌మెన్ /సర్వీస్‌మెన్ అయినట్టయితే ఆ ధృవీకరణ పత్రం (ఫారం-5)

xii) ఎన్.సి.సిలో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం.

xiii) క్రీడలలో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం.

xiv) రాగింగ్ నిమిత్తం తల్లిదండ్రులనుండి హామీ పత్రం (ఫారం-4)

అడ్మిషన్ జరిగే సమయంలో ఒరిజినల్ (మూల) ధృవీకరణ పత్రాలను దాఖలు చేయాలి. ప్రవేశమునకు ఎంపిక చేయబడిన అభ్యర్థులు అడ్మిషన్ సమయంలో ఈ క్రింది ధృవపత్రాలను దాఖలు చేయాలి.

i) చదివిన స్కూలు నుండి ధృవీకరణ పత్రం.

ii) పదవతరగతి చదివిన స్కూలు నుండి బదిలీ పత్రం.

iii) బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ( S.S.C) లేదా దానికి సమానమైన వారు జారీ చేసిన ఉత్తీర్ణత మరియు గ్రేడ్ /మార్కుల పత్రం.

iv) అభ్యర్థులు బి.సి, ఎస్.సి లేక ఎస్.టి తరగతులకు చెందిన వారైతే ఆయా సామాజిక స్థాయికి సంబంధించిన ధృవీకరణ పత్రం.

v) స్వాభావికమైన ప్రతిబంధకము (P.H)కలవారైతే ఆ ధృవకరణ పత్రం. ( సదరం )

vi) ఎన్.సి.సిలో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం.

vii) క్రీడలలో పాల్గొంటే ఆ స్పోర్ట్స్ అథారిటి, ఆంధ్రప్రదేశ్ వారి ధృవీకరణ పత్రం.

viii) ఎక్స్‌సర్వీస్‌మెన్ /సర్వీస్‌మెన్ అయినట్టయితే ఆ ధృవీకరణ పత్రం

ix) ఆదాయ ధృవీకరణ పత్రం.

x) బదిలీ సర్టిఫికెట్

12. ధరఖాస్తు ఫారమును సంపూర్ణంగా పూరించి, జనరల్ అభ్యర్థులు రూ. **600/-**, ఎస్.సి,. ఎస్.టి మరియు వికలాంగ అభ్యర్థులైతే రూ.**300/-** చొప్పున డెబిట్ కార్డు / క్రెడిట్ కార్డు మరియు నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లించవలయును.

13. నిర్ధిష్ఠ సమయంలో ఆన్‌లైన్ దరఖాస్తును సమర్పించుకొనవలయును.

14. అవసరమైన ధృవీకరణ పత్రాలను ఆన్‌లైన్ ద్వారా అప్‌లోడ్ చేయవలయును. జతపరచని ఎడల ధరఖాస్తు ఫారాలు పరిగణలోనికి తీసుకొనబడవు.

15. అన్ని ప్రవేశములు తాత్కాలికంగా పరిగణించి, ధరఖాస్తు ఫారముల తదుపరి పరిశీలన చేస్తారు. ఏ సమయములోనైనా అభ్యర్థి, అభ్యర్థుల తల్లిదండ్రులు / సంరక్షకుడు ఇచ్చిన సమాచారం సరిఅయినది కాదని గానీ లేక తప్పుడు సమాచారం అని కాని, నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నఎడల, చెల్లదని నిర్ణయించినట్లయితే అట్టి విద్యార్థుల ప్రవేశం రద్దు చేయబడును.

16. ర్యాగింగ్ (తోటి విద్యార్థులను అవమానించడం, బాధించడం, వగైరా) నేరము మరియు నిషేధము. దీనికి పాల్పడిన వారు శిక్షార్హులగుదురు. శిక్షణ సంస్థ నుండి విద్యార్థిని నిషేదించడము గాని, తాత్కాలికముగా సంస్థనుండి గాని, తరగతుల నుండి గాని, నిషేధించడము గాని లేక పబ్లిక్ అపాలజీతో కూడిన జరిమానా గాని ఉండును. శిక్ష, స్కాలర్‌షిప్, ఇతర వసతులు జారీచేయుకుండుట, ఏదైనా సంఘటనలో పాల్గొననివ్వకపోవడం, పరీక్షా ఫలితములు ఆపుచేయడం, హాస్టలు నుండి గానీ, మెస్ నుండి గానీ తాత్కాలికంగా గాని, శాశ్వతముగా గాని నిషేధము వంటి శిక్షలు కూడ ఉండును.

17. ఈ విశ్వవిద్యాలయం విద్యార్థులకు విద్యను నేర్పుటకు మరియు పరిశోధన, విస్తరణ కార్యక్రమాలు చేపట్టుటకు నిర్దేశించబడినది. కాబట్టి పశుసంవర్ధక /మత్స్యశాస్త్ర పరిజ్ఞాన మరియు డైయిరీ ప్రాసెసింగ్ విశ్వవిద్యాలయం కోర్సు పూర్తిచేసుకున్న అభ్యర్థులకు ఉపాధి కల్పించే హామీని విశ్వవిద్యాలయం ఇవ్వడంలేదు.

18. ప్రకటన (నోటీస్) ఇవ్వకుండ నిబంధనలను మార్చడం కానీ మరియు రద్దు చేసే అధికారము విశ్వవిద్యాలయానికే రిజర్వు చేయబడినది.

19. **పశుసంవర్థక , మత్స్య శాస్త్ర పరిజ్ఞాన మరియు డైయిరీ ప్రాసెసింగ్ పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు విశ్వవిద్యాలయములోని B.V.Sc., &A.H మరియు B.F.Sc , B.Tech (Dairy Technology) డిగ్రీ కోర్సులో ప్రవేశానికి అర్హులు కారు.**

----- X -----